# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం




## నిర్మల్ నుండి పూరి జగన్నాథ్ కు ప్రత్యేక బస్సు : డి. ఎం. పండరి



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 04.(నినాదం):** ఆర్టీసీ నిర్మల్ డిపో నుండి ఒరిస్సా లో గల పూరీ జగన్నాథ్ ఆలయానికి ప్రత్యేక సూపర్ లగ్జరి బస్సు నడుపుతున్నట్లు ఆర్టీసీ నిర్మల్ డిపో మేనేజర్ కే పండరి తెలిపారు. ఈ బస్సు ఫిబ్రవరి 6 వ తేదీ రోజు మ!! 2 గం!! లకు నిర్మల్ బస్టాండ్ నుండి బయలు దేరి మరుసటి రోజు అన్నవరం చేరుకుంటుంది. అక్కడ సత్య నారాయణ స్వామిని దర్శించుకొని సింహాచలం అప్పన్న చేరుకుంటుందని, ఆ తర్వాత శ్రీకాకుళం జిల్లా అర్సవెల్లి సూర్యా నారాయణ స్వామిని దర్శించుకొని ఒరిస్సా లో గల పూరీ జగన్నాథ్ చేరుకొనును.పూరి లోని జగన్నాథ్ టెంపుల్ కోణార్క్ లోని సన్ టెంపుల్ దర్శించుకొని విశాఖపట్నం కైలాసగిరి, ఆర్.కే బీచ్ తర్వాత ఆంధ్రప్రదేశ్ లోని ఏలూర్ జిల్లా లోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం అయినా శేషాద్రి కొండపైన వెలసిన ద్వారక తిరుమల చిన్న తిరిపతికి వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని 6 వ రోజైన 11 ఫిబ్రవరి రోజు నిర్మల్ చేరుకుంటుంది, ఈ ఆరు రోజుల యాత్రకు ఛార్జి 6399/- ఉంటుందని భోజన వసతి ఖర్చులు ప్రయాణికులే భరించవలసి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. యాత్రకు వెళ్ళవలసిన వారు ఆర్టీసీ అధికారిక వెబ్ సైట్ tgsrtcbus.in లో గాని మన నిర్మల్ బస్టాండ్ లో గల రిజర్వేషన్ కౌంటర్ లో గాని ముందస్తు టికెట్లు బుక్ చేసుకోవాలని ఆయన తెలిపారు.మరింత సమాచారం కొరకు, 9959226003, 8328021517 లేదా 7382842582 లో సంప్రదించాలని డిపోమేనేజర్ తెలిపారు.

## సర్పంచ్ ను సన్మానించిన మున్నూరు కాపు సంఘం



**ధర్మారం జనవరి 3 ( నినాదం) :** ఇటీవల ధర్మారం సర్పంచిగా ఎన్నికైన దాగేటి రాజేశ్వరి కొమురయ్య ను ధర్మారం పట్టణ మరియు మండల మున్నూరు కాపు సంఘం తన్నీరు రాజేందర్ , మరియు పట్టణ అధ్యక్షులు పానుగంటి లచ్చయ్య,ఆధ్వర్యంలో ఎన్నారై దాగేటి ఉదయ్ యాదవ్ ను ఘనంగా ఈరోజు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పానుగంటి శ్రీనివాస్ తో పాటు కుల పెద్దలు ఉపసర్పంచ్ ఎలిగేటి మల్లేశం 13 మంది వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## విజ్ఞాన్ హైస్కూల్ విద్యార్థులకు బంగారు పథకాలు

**సుల్తానాబాద్, జనవరి 04(నినాదం):** కరీంనగర్ సీతారాంపూర్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2026 టోర్న మెంట్లో సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని వి జ్ఞాన్ హైస్కూల్ నుండి నలుగురు విద్యార్థుని వి ద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన కనపరిచి అండర్ 14 ఇయర్స్ కాటా విభాగంలో విష్ణుష్, వరుణ్ తేజ్, సహస్ర బంగారు పథకాలు , మను వర్షిత్ వెండి పతకం సాధించారు. వీరిని పాఠశాల యాజమాన్యం మంకీ ఫిష్ కుంపు గ్రాండ్ మాస్టర్ మదన్ కుమార్,సీనియర్ మాస్టర్ మానుపాటి రాజయ్య, అబ్బుబుచ్చిరెడ్డి, మంకీ ఫిస్ట్ కుంపు అకాడమీ మాస్టర్ జి. సతీష్ అభినందించారు.

## వార్డు మెంబర్లుగా ఎన్నికైన మేరు కులస్తులకు సన్మానం




**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 4 (నినాదం) :** నిజామాబాద్ జిల్లాలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో వార్డు మెంబర్లుగా ఎన్నికైన మేరు కులస్తులను జిల్లా మేరు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆదివారం జిల్లా మేరు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా మేరు సంఘం సర్వసభ్య సమావేశం-2026లో జిల్లా అధ్యక్షులు హనుమంతురావు, కోశాధికారి కొట్టూర్ చంద్రకాంత్, రాష్ట్ర నాయకులు పోల్కం గంగాకిషన్, నగర కమిటీ అధ్యక్షులు వెన్ను దేవానంద్, సెక్రటరి దర్భాసు గంగాధర్ లు సన్మానించారు. అనంతరం నిజామాబాద్ జిల్లా నూతన కమిటీ ఎన్నికలను నిర్వహించడానికి జిల్లాలోని నగర, పట్టణ, అన్ని మండల కమిటి సభ్యుల కు ఓటు హక్కు కల్పించి ఎన్నికలను నిర్వహించుట కొరకు నిర్ణయించినట్లు తెలిపారు. దీనికోసం అతి త్వరలో ఎన్నికల కమిటీని నియమించి తుది ఎన్నికల జాబితాను విడుదల చేసి తదుపరి ఎన్నికల కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికలు జరుపబడుతాయని, కావున అందరు సహకరించాలన్నారు. ఈ సర్వసభ్య సమావేశానికి హాజరైన జిల్లా,నగర పట్టణ, మండలాల మేరు కమిటీ ప్రతినిధులకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

## కొంగ రామచంద్రం మృతి బాధాకరం

**చింతపల్లి, జనవరి 4(నినాదం) :** మండలంలోని తీదేడు గ్రామానికి చెందిన కొంగ రామచంద్రం మృతి బాధాకరమని గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు. గ్రామంలో ఆదివారం జరిగిన రామచంద్రం ధశదిన కార్యక్రమం సందర్భంగా 25 కిలోల బియ్యం 5 వేల రూపాయలను ఆమె అందించారు. ఆమెతో పాటు వార్డు సభ్యుడు మాధగోని కృష్ణ గౌడ్ 25 కిలోల బియ్యంతో ఆర్థిక సహాయం అందించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ధరణిపతి రమణారావు, వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ, మాదగోని కృష్ణ గౌడ్, రెడ్డి పద్మ పరమేష్, మిత్ర పక్షాల నాయకులు ఉలుపాల పురుషోత్తం రెడ్డి,సిమర్ల శ్రీను యాదవ్, దాసరి తిరుపతయ్య,మాదగోని మోహన్ గౌడ్, వీరమల్ల వెంకటయ్య, దాసరి మల్లయ్య, వలమోని వెంకటయ్య, సందె దేవయ్య, సందె శంకర్, సందె శ్రీశైలం, సందె అనిల్, రామలింగం,సందె బిక్షమయ్య, రాములు తదితరులున్నారు.



# సిఐటియు భవన నిర్మాణానికి కృషి

### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు- సీఐటీయు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం



**సుల్తానాబాద్, జనవరి 04(నినాదం):** సిఐటియు మండల భవన నిర్మాణానికి తన వం తు కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు హామీ ఇచ్చారు. ఆది వా రం సుల్తానాబాద్ మండల సిఐటియు వివిధ కా ర్మిక సంఘాల ఆఫీస్ నిర్మాణానికై స్థలముతో పా టు రూము కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యే నివాసంలో మండల కార్మిక సంఘాల ఆధ్వర్యం లో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అం జయ్య సిఐటియు సుల్తానాబాద్ మండల కో కన్వీనర్ మాతంగి రాజమల్లు, మహిళా కార్మిక సంఘం సభ్యులు సలోని, లక్ష్మి, రమ, శోభ, పద్మ, ఈశ్వరమ్మ, విజయ, ఐలమ్మ, రైస్ మిల్ ఆపరేటర్ల సంఘం కార్యదర్శి నౌవుండ్ల బ్రహ్మచారి, గుమ స్తాల సంఘం గౌరవ అధ్యక్షులు హరి కిషన్ , ఉపా ధ్యక్షులు వేగోళం శంకర్ గౌడ్ , వేగోళం అనిల్ , ప్రసాద్ ,కుమార్, శ్రీధర్, శోభన్,రాజు,రవీందర్, బం డారి స్వామి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# అపూర్వకలయిక ... ఆత్మీయ పలకరింపు

## మహాదేవపూర్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం




**మహాదేవపూర్ జనవరి 4,(నినాదం):** జయశంకర్ భూపాలపల్లిజిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994 -95 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న 80మంది పూర్వ విద్యార్థులు దాదాపు 30 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో ఒకరినొకరు అపూర్వ కలయికతో ఆత్మీయ పలకరింపు చేసుకోవటంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతుల జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకొని సంతోషంగా గడిపారు. ఇక్కడ చదివిన విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారు. నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పుష్పాలు వెదజల్లుతూ పాఠశాలలోకి సాదరంగా ఆహ్వానించారు. 30 సంవత్సరాల తర్వాత తమను పిలిచి ఇంతటి తీపి జ్ఞాపకాలను తిరిగి ఆస్వాదించేలా చేయడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. పట్టుదల క్రమశిక్షణతో విద్యార్థులకు విద్యాబోధన అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని ఉపాధ్యాయులు తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థానంలో ఉన్నందుకు వారు సంతోషం వ్యక్తం చేశారు.ప్రభుత్వ పాఠశాలలో 30 సంవత్సరాల క్రితం చదువుకున్న పాఠశాల తరగతి గదులల్లో తాము చేసిన అల్లరి పనులు ఆట స్థలాల్లో ఆడుకున్న ఆటలను స్మృతించుకున్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళన వేదికపై అశీనులైన గురువులు సత్యనారాయణ, సంజీవ రెడ్డి. ఎల్లయ్య. మోహన్. జైపాల్ రెడ్డి. అంకమ్మ. దేవరాజ్. బిక్షపతిలను శాలువాలతో ఘనంగా సన్మానించి మెమొంటో అందజేశారు. పాఠశాల అభివృద్ధి కొరకు పూర్వ విద్యార్థులందరూ కలిసి వాటర్ ట్యాంక్ నిర్మాణానికి లక్ష రూపాయలు డొనేట్ చేశారు. గ్రంథాలయానికి పుస్తకాలు డొనేట్ చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు మహాదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు. ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి పై దృష్టి సాధించాలి

### గెలిపించిన ప్రజలకు సేవ చేయాలి - 1990-91 పూర్వ విద్యార్థుల బృందం



**సుల్తానాబాద్, జనవరి 04(నినాదం):** గ్రామ అభివృద్ధి పై దృష్టి సాధించాలని, తమపై నమ్మకంతో గెలిపించిన ప్రజలకు సేవ చేయాలని బాల్యమిత్రుడు సర్పంచ్ భూమేష్ కుమార్ ను గ ర్రెపల్లి1990.91 ఎస్ఎస్సి పూర్వ విద్యార్థుల బృం దం సూచించారు. ఆదివారం సుల్తానాబాద్ మం డలం ఐత రాజ్ పల్లి గ్రామపంచాయతీ ఆవరణ లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్ ను ఎస్ఎస్సి పూర్వ విద్యార్థులు మేమంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ, మా బా ల్య మిత్రుడు వార్డు సభ్యుడిగా, ఉప సర్పంచ్ గా, ఎంపీటీసీగా ప్రజలకు సేవ చేసి, నేడు నూతన స ర్పంచ్ గా భారీ మెజార్టీ గెలిపించిన ప్రజలకు ప్ర త్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. తమపై నమ్మకంతో ఓట్లు వేసిన అన్ని వర్గాల ప్ర జల సమస్యలు నిరంతరం సేవ చేయాలని కోరా రు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆద ర్శ గ్రామంగా నిలపాలని అన్నారు. ఈ కార్యక్రమం లో గర్రెపల్లి ఎస్ఎస్సి 1990.91 బ్యాచ్ బైరగోని విజయలక్ష్మి, ఏ. భారతి, గీత, రాజ్యలక్ష్మి, అరుణ, సునీత, వెంకన్న పటేల్, శ్రీనివాస్, దేవరాజ్, శ్రీనివాస్ రెడ్డి, ఓంకార్, రామ్మోహన్, ధర్మారెడ్డి, గౌత మ్, గంగయ్య, సంపత్ రెడ్డి, ఉషకర్ రెడ్డి, మధు సూదన్ రావు, హనుమంత్ రెడ్డి, ఆంజనేయులు, మహేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## చమురు కోసమే వెనిజులాపై దాడులు

- అమెరికా సామ్రాజ్యవాద దుర్మార్గపు దాడిని ఖండించండి
- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు



**కొత్తగూడెం, జనవరి04(నినాదం):** ఆయిల్ నిక్షేపాల కోసమే వెనిజులపై అమెరికా సామ్రాజ్యవాద దాడికి పాల్పడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక మంచికంటి భవన్లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెనిజులాపై బాంబుదాడులు అమెరికా సాగించిన సామ్రాజ్య వాద ఉగ్రవాద దాడి అని అన్నారు. వెనిజులా అధ్యక్షుడు మధురో అతని భార్యను కిడ్నాప్ చేసామని ట్రంప్ స్వయంగా ప్రకటించాడని ఇలా చేయడం అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించడమేనని అన్నారు.అమెరికా సైనిక ఉన్మాదపు చర్యను ప్రపంచానికి చూపెట్టిందని అన్నారు. వెనిజులా ప్రపంచంలోనే నాణ్యమైన చమురు నిలువలు కలిగి ఉందని ఆ చమురు నిల్వలను కాజేయడానికి అమెరికా కన్ను దీనిపై పడిందని అన్నారు.ఇరవై సంవత్సరాల క్రితమే మాజీ అధ్యక్షుడు హ్యూగో చావేజ్ చమురు పరిశ్రమలను జాతీయం చేశారని దీని ద్వారా వచ్చిన ఆదాయాలను కొన్ని దశాబ్దాలుగా విద్య వైద్యం గృహ నిర్మాణం వంటి సామాజిక కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నారని తెలియజేశారు. గతంలో కూడా అమెరికా ఇలాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడిందని సద్దాం హుస్సేన్ కూడా ఇలాగే నిర్బంధించి చంపారని తెలిపారు. ప్రపంచ దేశాలు అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా వెనిజులాకు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజె రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ నాయకులు కాళంగి హరికృష్ణ నందిపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొదటి రోజు టెట్ ప్రశాంతం

- అభ్యర్థులు 400.. పరీక్ష రాసింది 214
- పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ఠ పోలీసు బందోబస్తు
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, జనవరి4(నినాదం):** జిల్లాలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయ అర్హత పరీక్షలు (టెట్) మొదటి రోజు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పూర్తిగా ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. అభ్యర్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఈ కీలక పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ముందుగానే అన్ని ఏర్పాట్లు చేసిందని ఆయన తెలిపారు. జిల్లాలో టెట్ పరీక్షల నిర్వహణ కోసం మొత్తం రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజ్ నందు ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో రెండు సెషన్లకు కలిపి 200 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, మొదటి సెషన్‌కు 44 మంది, రెండవ సెషన్‌కు 38 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. అలాగే అబ్దుల్ కలాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో రెండు సెషన్లకు కలిపి 200 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, మొదటి సెషన్‌కు 60 మంది, రెండవ సెషన్‌కు 74 మంది అభ్యర్థులు పరీక్షలు రాశారని జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ విధంగా మొదటి రోజు టెట్ పరీక్షలకు జిల్లాలో మొత్తం 400 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా, అందులో 216 మంది అభ్యర్థులు మాత్రమే పరీక్షలకు హాజరై, 184 మంది అభ్యర్థులు గైహాజరు అయినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టినట్లు తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచామని తెలిపారు. అలాగే పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 163 బి.ఎన్.ఎస్.ఎస్ సెక్షన్ అమలు చేస్తూ ప్రశాంత వాతావరణాన్ని కల్పించినట్లు ఆయన తెలిపారు. టెట్ పరీక్షల నిర్వహణలో పాల్గొన్న విద్యాశాఖ అధికారులు, కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, పర్యవేక్షకులు, సిబ్బంది, పోలీసు శాఖ అధికారుల సమన్వయంతో పరీక్షలు సజావుగా నిర్వహించగలిగామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. మిగిలిన పరీక్షలు కూడా ఇదే విధంగా ప్రశాంతంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు.

# మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పని చేయాలి: పవర్ రామారావు పటేల్



**నిర్మల్ ప్రతినిధి,(భైంసా) జనవరి 04 (నినాదం):** భైంసా లో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కార్యకర్తలు గెలుపే ధ్యేయంగా పని చేయాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సూచించారు ఆదివారం భైంసా పట్టణంలోని ఎస్. ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీ లో పట్టణ బిజెపి నాయకుల తో, సమావేశం అయినా సందర్భంగా ఆయన మాట్లాడారు. సర్వే ఆధారంగా, అందరి అభిప్రాయం మేరకు బిజెపి పార్టీ టికెట్ లు ఖరారు అవుతాయన్నారు. ఐక్యంగా ఉంటేనే విజయం సాధించగలుగుతామని అన్నారు. పట్టణంలో వార్డు లవారీగా ఉన్న ఓటర్ లిస్టులో అవకతవకలు జరిగాయని నాయకులు కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. కలిసి కట్టుగా ఉందామని, పార్టీ ఆదేశాలకు, శిరసావహిద్దామని నాయకులు ఈ సందర్భంగా నాయకులు ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బి. గంగాధర్, బిజెపి పట్టణ అధ్యక్షులు రావుల రాము, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ జిల్లా కార్యదర్శి తాడేవార్ సాయినాథ్, జిల్లా ఉపాధ్యక్షులు గాలి రవి తో మాజీ కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

